

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





శుక్రవారం, జూలై 10, 2026 పేజీలు : 4


### రూ.600 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ

# పనులకు వేగం

- నాణ్యతలో రాజీ లేదు.. నిర్లక్ష్యాన్ని సహించబోం

: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, జూలై 9 (ప్రజా జ్యోతి బ్యూరో):** మహబూబ్‌నగర్ నగరంలో రూ.600 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) ప్రాజెక్టు పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం, జాప్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి ప్రాజెక్టు పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా నగరానికి కొత్తగా విలీనమైన గ్రామాలు, అభివృద్ధి చెందుతున్న కాలనీలను సమగ్రంగా సర్వే చేసి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.

### జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నూతన

# ఐరన్ షెడ్ ప్రారంభం

- డీఎంఎఫ్‌టీ నిధులతో నిర్మాణం.. ప్రారంభించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా




# మన్ననూర్ గురుకులంలో ఫుడ్ పాయిజన్

## విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ



**నాగర్ కర్నూల్ జులై 9**
**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్లో మన్ననూర్ లోని పిటిజి గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు గురువారం ఫుడ్ పాయిజన్ అయినా విషయం విధితమే... ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనువాద విషయం తెలుసుకొని అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి, విద్యార్థులను పరామర్శించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి



### బాలలపై జరిగే లైంగిక

## వేధింపులను అరికడదాం

-సురక్షిత బాల్యాన్ని అందిద్దాం

-జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్




## ఆర్థిక వనరులు అవసరాలకు అనుగుణంగా పరణాళికను రూపొందించాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



## బాలలపై జరిగే లైంగిక వేధింపులను అరికడదాం

నాగర్ కర్నూల్ : జులై 09 (ప్రజా జ్యోతి)

బాలాలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టాలని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా ఎస్పీ కార్యాలయం లైన్ శాఖ సిబ్బందితోబాలలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై సమావేశం నిర్వహించి బాలలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికడదాం సురక్షిత బాల్యాన్ని అందిద్దాం అనే విషయంపై జిల్లాలో ఉన్న అన్ని విధ్యా,షి టీమ్,భరోసా,చైల్డ్ అండ్ వెల్ఫేర్,లేబర్ శాఖలను పిలిపించి సమావేశం నిర్వహించి వారికి తగిన సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది,అనంతరం మిషిన్ వాత్సల్యా పథకం జిల్లా బాలలపరిరక్షణ కర పత్రాలను ఎస్పీ
చేతుల మీదుగా విడుదల చేసారు.మీకు ఏమైనా ఇబ్బంది లేదా ఆపద ఉంటే ఏం చేయాలి అనేది ఈ పోస్టర్లో క్లుప్తంగా వివరంగా ఉన్నాయని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్, సిసిఎస్సిఐ శంకర్,డి.సి.ఆర్.బి ఎస్.ఐ రమేష్, భరోసా ఎస్సై రజిత వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక వనరులు అవసరాలకు అనుగుణంగా పరణాళికను రూపొందించాలి

నారాయణపేట ప్రతినిధి జూలై 09 (ప్రజా జ్యోతి)
జిల్లాలోని గ్రామ పంచాయతీల వనరులు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లాలోని మఖ్తల్ ,కృష్ణ, మాగనూర్, నర్వ, మరికల్ , ధన్వాడ మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలలో తక్షణ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికను తయారు చేసుకుని నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఇటీవలే నిర్వహించిన 99 రోజుల ప్రగతి ప్రణాళిక మాదిరిగానే గ్రామ పంచాయతీలలో వచ్చే మూడేళ్ల లో ఏ ఏ పనులు చేయాలో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో
మాస్టర్ రిసోర్స్ పర్సన్ లు గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారు చేయడానికి నిర్ణిత నమూనా ను తెలిపారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక 3 భాగాలుగా మొదటి భాగం గ్రామ పంచాయతీ ప్రొఫైల్, రెండవ భాగం గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక 2026-2029 సంవత్సరం వరకు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి (ఎదీ + ాావీ +/జ్ఞ్వతీ ఒష్త్రవం), 3. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్ ) 4. పి. ఆర్ ఇంజనీరింగ్, 5.మిషన్ భగీరథ (త్రాగు నీరు �ం పారిశుధ్యం), 6.ాజుాా ం మహిళా సాధికారత, 7. స్త్రీ నిధి, గ్రామ పంచాయతీ 3 సంవత్సరాల వరకు అంచనా బడ్జెట్ 2026-2029 ఆర్థిక సంవత్సరం వరకు,
ఇక మూడవ భాగం శాఖల వారీగా వార్షిక పని మరియు ఆర్థిక పురోగతి (2026-27 ఆర్థిక సంవత్సరమునకు). అలాగే ఎదీ + ాావీ + చట్టం 2025, తెలంగాణ జలసిరి ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంట కుంట, ప్రతి ఊరిలో ఊట కుంట, 16 వ ఆర్థిక సంఘం నిధులు నియమాలు,నిధుల వినియోగం గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణన్, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డీఆర్డీవో/ డిపివో వెంకట్ రాములు, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నూతన ఐరన్ షెడ్ ప్రారంభం

**మహబూబ్‌నగర్, జూలై 9 (ప్రజా జ్యోతి బ్యూరో):**
మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ మైదానంలో డీఎంఎఫ్‌టీ నిధులతో నూతనంగా నిర్మించిన ఐరన్ షెడ్‌ను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం జిల్లా ఎస్పీ దరావత్ జానకి సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి, సమర్థవంతమైన పరిపాలన కోసం అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అన్నారు. శాఖల మధ్య సమన్వయం పెరిగితే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం నిరంతరం సేవలందిస్తున్న పోలీసు శాఖకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ, పోలీసు శాఖ అవసరాలను గుర్తించి డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా ఐరన్ షెడ్ నిర్మాణానికి సహకరించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లు, యూనిట్ల నుంచి విధుల నిమిత్తం ప్రధాన కార్యాలయానికి వచ్చే పోలీసు సిబ్బందికి ఎండ, వర్షం నుంచి రక్షణ కల్పించడంలో ఈ షెడ్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.
అదేవిధంగా పోలీసు పరేడ్‌లు, సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర అధికారిక కార్యక్రమాల నిర్వహణకు కూడా ఈ నూతన ఐరన్ షెడ్ ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, ఆర్‌ఐలు కృష్ణయ్య, నాగేష్, అశోక్ కుమార్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మన్ననూర్ గురుకులంలో ఫుడ్ పాయిజన్

అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్స్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ సత్యమణి డాక్టర్ అనురాధ ఆదేశించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను సంబంధిత.. డాక్టర్స్ విద్యాశాఖ అధికారులతో, సంఘటన పై మాట్లాడి ఫుడ్ పాయిజన్ కి గల కారణాలు తెలుసుకొని, విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్కు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఇబ్బంది పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణకు కోరారు. ఈ ఘటనపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని విద్యార్థి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సతీమణి ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ మాజీ ఎంపీపీ రామనాథన్ టౌన్ పార్టీ అధ్యక్షుడు ఖాదర్ మాజీ కౌన్సిలర్ గౌరీ శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

## రూ.600 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు వేగం

అమృత్ పథకం కింద నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంకుల పనులను త్వరితగతిన పూర్తి చేసి తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. నగరంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడమే యూజీడీ ప్రాజెక్టు లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రూ.600 కోట్లతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ప్రణాళిక, అమలు విధానం, పనుల దశలు, కాలపట్టికపై సమావేశంలో సవివరంగా చర్చించారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత నగరంలో పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు ప్రజారోగ్య పరిస్థితులు కూడా గణనీయంగా మెరుగవుతాయని ఆయన తెలిపారు. నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని, అన్ని పనులు నిర్దేశిత గడువులోనే పూర్తి కావాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టులో భాగంగా నగరంలో మూడు ఆధునిక సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు (ఎస్‌టీపీలు) ఏర్పాటు చేసి గృహాలు, పరిశ్రమల నుంచి వచ్చే మురుగునీటిని శుద్ధి చేసి పునర్వినియోగం చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సమన్వయంతో పనులు నిర్వహించాలని సూచించారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నగరంలో ఏర్పాటు చేయనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ రూట్ మ్యాప్‌ను ఎమ్మెల్యే పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి

### సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలి

నారాయణపేట ప్రతినిధి జూలై 09 (ప్రజా జ్యోతి)
ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి సూచించారు.
నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొల్లంపల్లి గ్రామంలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంతో పాటు గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పోలీస్ వాల్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సైబర్ నేరాలపై సమగ్ర అవగాహన కల్పించారు.
ఎస్సై సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ నంబర్లు, యూపీఐ పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అనుమానాస్పద లింకులు, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడులు, లాటరీలు, కూరియర్, కేవైసీ అప్‌డేట్ పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.
పోలీసులు ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు గ్రామాలలో నూతనంగా పోలీసు వాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సేవలను త్వరగా పొందేందుకు పోలీస్ వాల్ ఎంతో ఉపయోగపడుతుందని, ఇందులో అత్యవసర సంప్రదింపు నంబర్లు, పోలీసు సేవలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం అందుబాటులో ఉంటుందని వివరించారు.అలాగే సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా గోల్డెన్ అవర్ లో 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీసులు పాల్గొన్నారు.



# పేదోడి సొంతింటి కల సహకారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### –ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మంత్రి సోదరుడు వాకిటి శేషగిరి





మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 09 (ప్రజా జ్యోతి): అసెంబ్లీ ఎన్నికల ముందు మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో గ్రామ గ్రామాన పేదోడిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సొంతింటి కల నెరవేరేస్తూ వస్తున్నారని వాకిటి శేషగిరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సోదరుడు మాజీ ఉప సర్పంచ్ వాకిటి శేషగిరి,గ్రామ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈడ్గి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి గ్రామానికి చెందిన కోట అర్చన చెన్నకేశవులు,తంబలి మణెమ్మ,గుడి బాబు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ళను రిబ్బెన కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి సోదరులు వాకిటి శేషగిరి ఇందిరమ్మ ఇంటి యజమానులకు బట్టలు పెట్టి వారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా వాకిటి శేషగిరి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో నిరుపేదోడు ఇల్లు కట్టుకున్నాడు అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అని ఈ ఇందిరమ్మ ఇళ్లను చూస్తే చెప్పుకోవచ్చు అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదోడికి ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు మళ్ళీ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో వేల సంఖ్యలో నిర్మాణం ప్రారంభమవుతున్న ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నాయన్నారు. గత పదేళ్ల పాలనలో పేదోడికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానన్న బిఆర్ఎస్ ప్రభుత్వం మక్తల్ నియోజకవర్గంలో ఏ ఒక్క ఇల్లు నిర్మాణం కాదు కదా మంజూరు కూడా చేయలేక పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలోచనతో ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్నారని అదే విధంగానే వారి నమ్మకాన్ని ఎక్కడ కూడా పోగొట్ట రాదన్న ఉద్దేశంతో గత వారం రోజులుగా రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. అదేవిధంగా మక్తల్ నియోజకవర్గ అభివృదిద్దే లక్ష్యంగా మంత్రి వాకిటి శ్రీహరి అనేక నిధులు తీసుకువచ్చి మక్తల్ అభివృద్ధికి పాటుపడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,నారాయణపేట జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు కలాల్ రాజేందర్ గౌడ్,ఉప సర్పంచ్ కురువ సాబెన్న,మాజీ ఉప సర్పంచ్ కలాల్ కృష్ణయ్య గౌడ్,మంథన్ గోడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులుమామిడి నరసింహులు,మక్తల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎల్. చందర్, రామచంద్ర గౌడ్, గోపాల్ గౌడ్, రాజారెడ్డి, రాఘవరెడ్డి, రామకృష్ణ గౌడ్, ఎం. కురుమూర్తి, పి. సుదర్శన్ రెడ్డి, మదన్‌పల్లి వెంకటేష్, తెలుగు రాజు, జోగు శేఖర్, కురుమయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### – పాతపాలమూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్‌వో డా. ఏ. శ్రీనివాసులు




**మహబూబ్‌నగర్, జూలై 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** గర్భిణీ స్త్రీలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రతి ప్రసవం సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డా. ఏ. శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గురువారం పాతపాలమూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన, ప్రతి నెల 9వ తేదీన నిర్వహించే “ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ “ కార్యక్రమాన్ని సమీక్షించారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సలు, సలహాలు సకాలంలో అందించి సురక్షిత ప్రసవాలు జరిగేలా సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు మెరుగైన ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించాలని, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి సీజనల్ వ్యాధులను ముందుగానే గుర్తించి బాధితులకు తక్షణ వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డా. బి. శంకర్, డా. మమతతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రవేశ పరీక్ష 12న

మహబూబ్‌నగర్, జూలై 9 (ప్రజా జ్యోతి బ్యూరో ): మహబూబ్‌నగర్ జిల్లాలోని మూడు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో (కేజీబీవీ) రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) ఐ. విజయకుమారి తెలిపారు. కేజీబీవీ మహబూబ్‌నగర్ అర్బన్‌లో ఐఐటీ--జేఈఈ, మహబూబ్‌నగర్ రూరల్‌లో నీట్, కేజీబీవీ భూత్పూర్‌లో క్లాట్/లా సెట్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ శిక్షణ కోసం కేజీబీవీల్లో ఆరో తరగతిలో నమోదు అయిన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష జూలై 12, 2026న కేజీబీవీ భూత్పూర్, మహబూబ్‌నగర్ అర్బన్, మహబూబ్‌నగర్ రూరల్ కేంద్రాల్లో జరుగుతుందని పేర్కొన్నారు.

ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆయా కేజీబీవీలలో తమ హాల్‌టికెట్లు పొందాలని, పరీక్ష సమయానికి ముందుగానే హాల్‌టికెట్‌లో పేర్కొన్న పరీక్షా కేంద్రానికి చేరుకుని హాజరుకావాలని డీఈవో సూచించారు.

ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష హాల్‌టికెట్లను సంబంధిత కేజీబీవీ ప్రత్యేక అధికారులకు డీఈవో ఐ. విజయకుమారి అందజేశారు.

ఈ కార్యక్రమంలో జీఈసీఓ అస్రా ఖాద్రి, శంకరమ్మ, సువర్ణ, ప్రశాంతితో పాటు కేజీబీవీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



**నారాయణపేట ప్రతినిధి జూలై 09 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్ హై స్కూల్ మరియు రవితేజ హై స్కూల్లో ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు మరియు బాధ్యతాయుతమైన రహదారి వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ... విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.విద్యార్థులు రహదారిపై నడిచేటప్పుడు ఎడమవైపున నడవాలని, రోడ్డు దాటే సమయంలో జీబ్రా క్రాసింగ్‌ను వినియోగించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు ఎంతో కీలకమని, కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని వివరించారు.

18 సంవత్సరాలు నిండని వారు ఎట్టి పరిస్థితుల్లోనూ మోటార్ వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రులు కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. అధిక వేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని వివరించారు.అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు వంటి అత్యవసర సేవల వాహనాలకు వెంటనే దారి ఇవ్వాలని, రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ట్రాఫిక్ నియమాలు కేవలం జరిమానాల కోసం కాకుండా, ప్రతి ఒక్కరి ప్రాణాలను కాపాడేందుకే రూపొందించబడ్డాయని చెప్పారు.

విద్యార్థులు ఇంటికి వెళ్లిన తర్వాత తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్నేహితులకు కూడా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక రోడ్ సేఫ్టీ అంబాసిడర్ గా మారి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరుడిగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్--బీఎల్ఏ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచ్ దశరత్ నాయక్

**గండీడ్, జూలై 9 (ప్రజాజ్యోతి):**

గండీడ్ మండలంలోని చెన్నయ్యపల్లి తాండ గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ దశరత్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్--బీఎల్ఏ (ూ×=--దీూా) ఓటరు నమోదు, సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దశరత్ నాయక్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేరు, చిరునామా, వయస్సు వంటి వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వాటిని సకాలంలో సరిచేసుకోవాలని సూచించారు. అలాగే కొత్తగా ఓటరు నమోదు, పేరుమార్పు, చిరునామా మార్పు, తొలగింపు వంటి ప్రక్రియలను ఎలా పూర్తి చేయాలో గ్రామస్తులకు వివరించి అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, అందరూ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్, ఉపసర్పంచ్ నవీన్, శ్రీనివాస్, పాండు, సోనీబాయి తదితరులు పాల్గొన్నారు.

2



# బంగారు నగల చోరీ కేసును ఛేదించిన పోలీసులు

### -అభినందించిన ఎస్ డి ఓ పి

**నాగర్ కర్నూల్ : జులై 09 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని గోరిటగ్రామంలో జరిగిన బంగారు నగల చోరీ కేసును నాగర్ కర్నూల్ పోలీసులు చేధించారు.ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసి నిందితులపై తెలంగాణ వ్యాప్తంగా 20 నుంచి 25 చోరీ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.2016 నుంచి వరుసగా చోరీలకు పాల్పడుతున్న నిందితులుతాళం వేసిఉన్న ఇళ్లను టార్గెట్ చేసి పట్టపగలే చోరీలకు పాల్పడుతూ,ఒకరు ఇంట్లోకి ప్రవేశిస్తే ఇద్దరు బయట కాపలా కాసే విధంగా ప్లాన్ వేసి చోరీలకు పాల్పాడేవారని,గోరిటలో గ్రామంలోబంగారు నగలు అపహరించిన ఈ నిందితులపై వనపట్లలో గ్రామంలో జరిగిన మరో చోరీ కేసు వెలుగులోకి కచ్చిందని,మే 30-2026 వ,తేదినఇద్దరు నిందితులు బంగారు వస్తువులమ్ముతూపోలీసులకు చిక్కారు,జూలై 8-2026 న,ప్రధాన నిందితుడు ఆర్టీసీ బస్టాండ్ వద్ద పట్టుబడ్డాడు.నిందితుల వద్ద నుంచి 13 తులాల బంగారం,
మరో కేసులో 6 తులాల బంగారం 20 తులాల వెండి వస్తువులను స్వాదీనం చేసుకున్న పోలీస్ అధికారులు బాధితులకు అప్పగించే ప్రక్రియ ప్రారంభించి



నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.ప్రతి ఇంటికి సీసీ కెమెరాఏర్పాటు చేసుకోవాలని అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తిచేశారు.ఈ కేసును ఛేదించిన సీఐ వై.అశోక్ రెడ్డి, ఎస్ఐలు గోవర్ధన్,ఎం.రమేష్,పి.శ్రీనివాస రావు, పోలీసు సిబ్బందిని ఎస్‌డీపీఓ అభినందించారు.

# యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం

### - క్రీడల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ అమలు: సీఎం రేవంత్ రెడ్డి

మహబూబ్‌నగర్, జూలై 9 (ప్రజా జ్యోతి బ్యూరో): తెలంగాణలో క్రీడల అభివృద్ధికి సమగ్ర స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తూ, యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పించే దిశగా యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు 'ఫిజికల్ లిటరసీ' కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ జిల్లా ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా క్రీడల శాఖ, విద్యాశాఖతో పాటు వివిధ శాఖల అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో తొలిసారిగా సమగ్ర క్రీడా విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ అకాడమీలు, స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి తెలంగాణను ప్రపంచ స్థాయి క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. క్రీడలు, యువజన సర్వీసులు, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచే క్రీడా ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు డా. పి.టి. ఉష



మాట్లాడుతూ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశంలో క్రీడా సంస్కృతిని బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన కోచ్‌లు, స్పోర్ట్స్ సైంటిస్టులు, క్రీడా నిర్వాహకులను తీర్చిదిద్దే కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జిల్లా క్రీడల శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి ఐ. విజయకుమారి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సునీత, జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం, వివిధ శాఖల జిల్లా అధికారులు, పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ పత్రాల సేకరణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**నారాయణపేట ప్రతినిధి జూలై 09 (ప్రజా జ్యోతి)**

ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్ ఐ ఆర్)లో భాగంగా కొనసాగుతున్న ఎన్యూమరేషన్ పత్రాలు నింపించే ప్రక్రియలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్ర పురపాలిక పరిధిలోని కుమ్మరి వాడ పోలింగ్ కేంద్రం 142, 143 , అలాగే పళ్ళ జంగిగడ్డ పోలింగ్ కేంద్రం నెంబర్ 153 పరిధిలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ పత్రాలు నింపే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. జిల్లాలోని మిగతా మున్సిపాలిటీల కంటే ఎస్. ఐ.ఆర్ ఎన్యూమరేషన్ పత్రాల భర్తీ, స్వీకరణలో స్థానిక మున్సిపాలిటీ వెనుక బడి ఉందని, ప్రతీ బీఎల్ వో రోజుకు వంద పత్రాలలో వివరాలను ఓటర్లతో నింపించి తీసుకోవాలని ఆదేశించారు. ఎన్యూమరేషన్ పత్రాలు నింపడం తెలియవారికి బీ ఎల్ వో లు సహకరించాలని ఆమె సూచించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు మిస్ కాకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా సూపర్ వైజర్లు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కొంతమంది సూపర్ వైజర్ల పనితీరు సంతృప్తికరంగా



లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని అన్ని వార్డులలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేందర్ కృష్ణ, మున్సిపాలిటీ మేనేజర్ అజీమ్, వార్డు ఆఫీసర్స్ పాల్గొన్నారు.



## పేదల ఆత్మగౌరవాన్ని పెంచే ఇందిరమ్మ ఇండ్లు



**మహబూబ్‌నగర్, జూలై 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించడంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని మొదటి డివిజన్ జైనల్లిపూర్‌లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కార్పొరేటర్ దేప్లీ మేఘ్యా నాయక్, నాయకులు నర్సింహులు, పీ. రాజు తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ రాంకొండ నూతన గృహప్రవేశానికి హాజరైన ఆనంద్ కుమార్ గౌడ్



**మహబూబ్‌నగర్, జూలై 9 (ప్రజా జ్యోతి బ్యూరో):**
మహబూబ్‌నగర్ నగరంలోని ఎస్‌వీఎస్ గుట్టలో రిపోర్టర్ రాంకొండ నూతన గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ హాజరై నూతన గృహప్రవేశం సందర్భంగా రాంకొండ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, సోదర రిపోర్టర్లు, మిత్రులు, స్థానిక ప్రముఖులు పాల్గొని రాంకొండ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర పోలీసు క్రీడల్లో సత్తా చాటన పోలీసులు

**మహబూబ్‌నగర్, జూలై 9 (ప్రజా జ్యోతి బ్యూరో):**
మల్కాజ్‌గిరి కమిషనరేట్‌లో జూలై 7 నుంచి 9 వరకు నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు సిబ్బంది వివిధ క్రీడా విభాగాల్లో విశేష ప్రతిభ కనబర్చి పలు పతకాలు సాధించారు. విజేతలను జిల్లా ఎస్పీ దరావత్ జానకి అభినందించారు. అడ్డాకల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా పోలీసు కానిస్టేబుల్ రాధిక ఆర్మ్ రెజ్లింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబర్చి మూడు స్వర్ణ పతకాలు సాధించారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఇమ్రాన్ బాడీ బిల్డింగ్ విభాగంలో రజత పతకం, భూత్పూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ రాము యోగా విభాగంలో రజత పతకం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ షోయబుద్దీన్ బాక్సింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించి జిల్లా పోలీసు శాఖకు గౌరవం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ, పోలీసు విధులతో పాటు క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఈ విజయాలు సాధించిన సిబ్బంది జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయాలు ఇతర పోలీసు సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తాయని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించి మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పతక విజేతలందరికీ ఎస్పీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ క్రీడా జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

